బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి కృషి చేయాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ టౌన్ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భాస్కర్‌రావు

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామ సర్పంచ్ పోలగాని సౌజన్య శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో 30కుటుంబాలు, మాడుగులపల్లి మండలంలోని పాముల పాడుస ర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్, ఎంపీటీసీ కళింగారెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాల కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, రాములుగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సైదులు, తుమ్మల ఫణికుమార్, నాగార్జున పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని

పట్టణ కేంద్రంలో ఈనెల 31న నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండీ మోసిన్‌అలీ, నారాయణరెడ్డి, కుర్ర విష్ణు, పెద్ది శ్రీనివాస్, మల్లయ్యయాదవ్, పాలుట్ల బాబయ్య, హాతీరాం, గోవింద్‌రెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

మిర్యాలగూడ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు పట్టణంలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని, మండలాల్లో పనిచేసే జర్నలిస్టులకు ఆయా మండలాల్లో స్థలాలు ఇచేప్చ విధంగా కృషి చేస్తానన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం ది మిర్యాలగూడ ఆటో మెకానికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 50 మంది కార్మికులు ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి భాస్కర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కార్మిక విభాగం పట్టణ అధ్యక్షులు ఐలా వెంకన్న, ఆటో యూనియన్ అధ్యక్షుడు వాజీద్, అంజయ్య, పండుగ క్రాంతి, వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండీ రఫీ, ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

● మంత్రి సత్యవతి రాథోడ్



త్రిపురారం : మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్

త్రిపురారం : బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు ముందుకు సాగాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సూచించారు. ఆదివారం అనుముల మండలంలోని సత్యంపాడ్ తండాలోని సాగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఇంటిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి రాంచందర్ నాయక్ కుటుంబ సభ్యులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ బూత్ లెవల్ స్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : రాష్ట్ర శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఆదివారం మండల కేంద్రంలో గంటకు పైగా ఆగారు. హాలియాలో నిర్వహించనున్న గిరిజన ఆత్మగౌరవ సభకు వెళ్తూ మార్గమధ్యంలో పెద్దవూర మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి ఇంటిలో గంటకు పైగా విశ్రాంతి తీసుకున్నారు. ముఖ్య నాయకులతో కలిసి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. ఆమె వెంట ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, మాజీ ఎంపీపీ కురాకుల అంతయ్య, గోన విష్ణువర్ధన్‌రావు, కర్నాటి మునిరెడ్డి తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్‌కు వెళ్తున్న మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నేనావత్ రాంబాబునాయక్ స్వగ్రామమైన కొండమల్లేపల్లి మండలంలోని గుడితండాను సందర్శించారు. రాంబాబు నివాసంలో అల్పాహారం చేసి సుమారు రెండు గంటల పాటు ఉన్నారు. ఈ సందర్భంగా తండావాసులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆమె అనంతరం నాగార్జునసాగర్‌కు బయల్దేరి వెళ్లారు. ఆమె వెంట నాయకులు మధునాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

31 పీహెచ్‌సీలో టీబీ నిర్ధారణ పరీక్షలు

అడవిదేవులపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 31న టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ టీబీ సర్వీసింగ్ క్యాంపులో ఎంఎల్‌హెచ్, ఏఎన్ఎంలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నాగరాజు



నియామకపత్రం అందుకుంటున్న నాగరాజు

మిర్యాలగూడ : కాంగ్రెస్‌పార్టీ దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శిగా వీర్లపాలెం గ్రామానికి చెందిన అల్లం నాగరాజుయాదవ్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అతడికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్, కొమ్ముదాసు, పగడి జీడయ్యయాదవ్, ఖాదర్, సద్దాం, గుంజ రామయ్య, రూపావత్ శ్రీనివాస్, శ్రీనివాస్, శివచరణ్, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, సైదులు, పిచ్చయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని తిరుమలగిరి ఆవాస గ్రామం బడాయిగడ్డకు చెందిన అరవ కన్నయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు పగడాల సైదులుయాదవ్ మృతుడు కన్నయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమదహన సంస్కారాలకు గాను తక్షణ సాయంగా రూ.10వేలన నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్యాయి అంజయ్య, కో-ఆప్షన్ సభ్యుడు బత్తుల సత్యనారాయణ, వార్డు సభ్యులు నీరుడు రవి, సింగం నాగేశ్వర్‌రావు, వజ్జ వెంకన్న, మురళీ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



కీచ్యతండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తానని ఆ పార్టీ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కీచ్యాతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సెలవులతో కూడిన వేతనాలు ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీ గురులకు పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న గెస్ట్ టీచర్లకు సెలవులతో కూడిన వేతనాలను ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే వెనుకబడిన తరగతుల ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకు దసరా సెలవులతో పాటు ఇతర సెలవులకు సంబంధించిన వేతనాల కట్ చేయడం దారుణమన్నారు. బీసీ రెసిడెన్షియల్‌లో గెస్ట్ టీచర్లుగా పనిచేస్తున్న వారందరికీ సెలవులతో కూడిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అక్రమ మద్యం పట్టివేత

మిర్యాలగూడ అర్బన్ : ఆటోలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేశారు ఎక్సైజ్ పోలీసులు. అందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి ఆదివారం వెల్లడించారు. దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో అక్రమంగా 8కాటన్ల మద్యం (384బాటిళ్లు), రెండు కాటన్ల (24) బీర్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామని, ఆటో డ్రైవర్ నవీన్‌తో పాటు బత్తిన సునీతలపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



డిండి : పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

డిండి : తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దేవరకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండలో మండల పరిధిలోని జేత్యతండా సర్పంచ్ రమావత్ కేశి సూర్యనాయక్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన దాదాపు 50మంది కార్యకర్తలు, నాయకులకు బాలునాయక్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంతోపాటు దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరండం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, జర్పుల లక్ష్మీ తిర్పతి, తీజు నాయక్, కిషన్, సేవ్యా, రవి, దేవు, వల్యానాయక్, గోప్యానాయక్ తదితరులున్నారు.

సాగర్‌లో కాంగ్రెస్ గెలుపు తథ్యం



పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

త్రిపురారం : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, భారీ మెజార్టీ కోసం కార్యకర్తలు గ్రామ స్థాయిలో సైనికుల్లా పనిచేయాలని సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో త్రిపురారంలోని 37రజక కుటుంబాల బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి జైవీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, నరేష్, శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు రవి, కసిరెడ్డి నరేష్, జానయ్య, వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ హుస్సేన్, బాలకృష్ణ, శ్రీనివాస్, సోమిరెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం, కొత్తగూడెం గ్రామాలకు చెందిన 50కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆదివారం జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, కత్తి ముత్యాల్‌రెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నక్కల రామాంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నిడమనూరు : మండలంలోని తుమ్మడంలో సూరెపల్లి గ్రామ సర్పంచ్ సుంకరి అండాలు రాంబాబు, ఉపసర్పంచ్ బోలిగొర్ల అంజయ్యతో పాటు 30 కుటుంబాలు, వడెర గూడెం సర్పంచ్ మహేశ్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ సాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. శాకాపురం ఆవాస గ్రామమైన పార్వతీపురానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జైవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని తుమ్మడంలో కాంగ్రెస్ నాయకుడు యడవెల్లి రంగశాయిరెడ్డి ఇంటి వద్ద పార్టీలో కుంభం విజయ్, వేములపల్లి వెంకట్రావ్, జంగిలి శివరాంలతో పాటు చేరిన పది కుటుంబాల వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని దామరచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు, పేద మహిళలకు రూ.2500 భృతి, రూ.10లక్షల ఉచిత వైద్యం, రైతులకు ఎకరానికి రూ.16వేలు వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజుయాదవ్, దాసు, జీడయ్యయాదవ్, శివచరణ్, వెంకటేశ్వర్లు, ఖాదర్, శ్రీనివాస్, సీతారాం రెడ్డి, రామయ్య, శ్రీను, సైదులు, అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : వీర్లపాలెంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి లో ఉచిత వైద్యశిబిరం



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెద్దవూర : మండలంలోని తుంగతుర్తి గ్రామంలో యాదవ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జానపాటి సతీష్‌యాదవ్, మిర్యాలగూడకు చెందిన అపోలో రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వెయ్యి మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ, రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ అన్న జకోలియా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ బాలనర్సింహుడు, జనరల్ సర్జన్ లావణ్య, మార్కెటింగ్ కంట్రోలర్స్ పాండునాయక్, జయలక్ష్మీ, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, సాంబయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, కోటేష్, వంశి, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే ఇంటింటికీ తాగునీరు



పెద్దవూర : మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న కృష్ణారావు

పెద్దవూర : బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే మారుమూల గ్రామాలు, గిరిజన తండాలలోనూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందుతుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పులిమాల కృష్ణారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను పరిశీలించి మాట్లాడారు. పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించి చేయాలని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారన్నారు.

తుర్కపల్లిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

హాలియా : త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక సమితి ఆధ్వర్యంలో ఆదివారం అనుముల మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కపల్లిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు పగిడి మర్రి వెంకటేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పరమేష్, మేకల శ్రీనివాసులు, కట్ట రవి, చంద్రమౌళి, చక్రవర్తి, సైదా, వెంకటమ్మ, పార్వతమ్మ ఉన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత



అనూషకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్య వైశ్య సంఘం నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడి పేట ఎక్స్ రోడ్డుకు చెందిన నిరుపేద విద్యార్థిని అనూషకు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. అనూష ప్రస్తుతం బీటెక్ మూడో సంవత్సరం చదువుతుంది. కాగా కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో చదువు కొనసాగించలేని పరిస్థితిల ఉంది. దీంతో విషయంలో తెలుసుకున్న పెద్దఅడిశర్లపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు రూ.79వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు విడియా రామయ్య మాట్లాడుతూ విద్యాదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని, పేద విద్యార్థులకు విద్యాదానం చేస్తే వారి కుటుంబాలకు దారి చూపినోళ్లం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఅడిశర్లపల్లి మండల ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల శేఖర్, ఉపాధ్యక్షుడు మంచాల బాబు, కోశాధికారి మిరియాల సత్యం, వీరమళ్ల పరమేష, రామనాథం, దొడ్డు లక్ష్మయ్య, బిక్షమయ్య, గట్టు శ్రీను, సోమ గోపాల్, కూర్నాల శ్రీను, సోమ గున్నయ్య, వీరమల్ల సతీష్, మంచాల వెంకటేశం పాల్గొన్నారు.

18న మాదిగల విశ్వరూప మహాసభ



మాట్లాడుతున్న కందుకూరి సోమన్న మాదిగ

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నవంబరు 18న మాదిగల విశ్వరూప మహాసభను నిర్వమిస్తున్న మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. ఆదివారం స్థానిక విజయగార్డెన్‌లో నిర్వహించిన మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన రతయాత్ర నవంబరు 18న హైదరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. మంద కృష్ణ మాదిగ చేపట్టిన రథయాత్ర నవంబరు 5న మిర్యాలగూడకు చేరుకుంటుందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి మాటతప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా నేత మచ్చ ఏడుకొండలు మాదిగ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంద్ర నాగరాజు మాదిగ, నాయకులు రాజశేఖర్ మాదిగ, చింత మధు, సాంబయ్య, మధు, మోహన్, రవి, శ్రీను, సంజీవ్, సందీప్, వెంకటేశ్వర్‌రావు, సురేష్, ఎల్లన్న పాల్గొన్నారు.

గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు



మాడుగులపల్లి : ఇందుగులలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



వేములపల్లి : శెట్టిపాలెంలో..

మాడుగులపల్లి : మండలంలోని ఇందుగుల, ఆగామోత్కూర్, కల్వెలపాలెం, బొమ్మకల్లు గ్రామాల్లో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజల్లో భరోసా నింపేందుకే కవాతు నిర్వహిస్తున్నామని మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి, వేములపల్లి ఎస్ఐలు నరేష్‌కుమార్, విజయ్‌కుమార్, ఏఎస్ఐ జాఫర్, స్టేషన్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

వేములపల్లి : రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండలంలోని శెట్టిపాలెం, సల్కునూరు, రావులపెంట, ఆమనగల్లు గ్రామాల్లో ఐటీబీటీ సెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఎలాంటి భయాందోళనలు చెందకుండా ఉపేందుకుగాను కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఎస్ఐ నర్సింహారావు, సిబ్బంది ప్రేమ్‌సింగ్, సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై సీఎం కేసీఆర్ ప్రకటన చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 31న సీఎం కేసీఆర్ మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ కోరింది. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ నాయకులు డాక్టర్ జాడీ రాజు, మాలోతు దశరథనాయక్, మాద్గుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు కలిగిన మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించకపోవడం బాధాకరంన్నారు. జిల్లా ఏర్పాటు కోసం నేడు మిర్యాలగూడలో జరిగే భారీ ర్యాలీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ కమిటీ సభ్యులు జయరాజు, దుర్గాప్రసాద్, హన్యానాయక్, శంకర్ నాయక్, బిక్షం తదితరులున్నారు.

అభంగాపురం నుంచి ఎమ్మెల్యే భగత్ ప్రచారం ప్రారంభం

మాడుగులపల్లి : మండలంలోని అభంగాపురం గ్రామం నుంచి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 7.30గంటలకు అభంగాపురం చేరుకోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం గజలాపురం, పూసలపహాడ్ గ్రామాల్లో భగత్ ప్రచారం కొనసాగనుంది. దివంగత ఎమ్మెల్యే నర్సింహయ్య సైతం 2018లో అభంగాపురం నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించి విజయం సాధించారు. నర్సింహయ్య మరణానంతరం 2021లో జరిగిన ఉపఎన్నికలో భగత్ ఇక్కడి నుంచే ప్రచారం ప్రారంభించి జానారెడ్డిపై ఘన విజయం సాధించారు. అభంగాపురం నుంచి ప్రచారం చేస్తే విజయం తథ్యమన్న సెంటిమెంట్‌తో ఈ గ్రామం నుంచే మరోసారి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

'మిర్యాలగూడ'లో సమస్యాత్మక గ్రామాలు ఇవే..

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 69 గ్రామాలను సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలుగా ఎన్నికల కమిషన్ గుర్తించింది. ఆయా గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి మారుమూల పల్లె వరకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమస్యాత్మక వేములపల్లి మండలంలో పాములపాడు, ఆగామోత్కూర్, శెట్టిపాలెం, కల్వలపాలెం, ఆమనగల్లు, రావులపెంట, మాడుగులపల్లి మండలంలో కుక్కడం, మిర్యాలగూడ మున్సిపాలిటీలోని వన్‌టౌన్, టూటౌన్ పరిధిలో గాంధీనగర్, కలాల్‌వాడ, మందులవారి కాలనీ, సుందర్‌నగర్, షాబునగర్, సీతారాంపురం, బంగారుగడ్డ(సీతారాంపురం, ఎడుకోట్లతండా, రాంనగర్ బంధం, ఈదులగూడెం, భరత్‌నగర్(ఏడుకోట్లతండా), ప్రకాశ్‌నగర్, మిర్యాలగూడ మండలంలో ఐలాపురం, కుంటకిందతండా, తుంగపాడు, వెంకటాద్రిపాలెం, యాద్గార్‌పల్లి, ఉట్లపల్లి, ఉట్లపల్లి, తక్కేళ్లపాడు, తడకమళ్ల, ఆలగడప, రాయినిపాలెం, జాలుబావితండా, రుద్రారం, దామరచర్ల మండలంలోని కొండ్రపోలు, దిలావర్‌పూర్, కేజెఆర్ కాలనీ, పుట్టలగడ్డతండ, తాళ్లవీరప్పగూడెం, వీర్లపాలెం, అడవిదేవులపలి మండలంలో బంగారి కుంటతండ, బాల్నేపల్లి, చిట్యాల గ్రామాలను పోలీసులు సమస్యాత్మక గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గుర్తించారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో పలు పోలింగ్ బూత్‌ల్లో కొన్ని బూత్‌లను కూడా గుర్తించారు. వీటిపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా పెట్టింది. ఆయా గ్రామాల్లో పాత నేరస్తులు వివరాలు , బైండోవర్ వంటి చర్యలు తీసుకుంటున్నారు. అలాగే రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో కూడాల పోలీస్ ప్రత్యేక దృష్టి సాధించారు. ఆయా చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘాను పెంచుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దదేవులపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను తలుచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి, ఈనాటి ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి, అజం బాబా, పూర్వ విద్యార్థులు గుండెబోయిన నగేష్ యాదవ్, యూసఫ్ బాబా, ఖాసిం, బాలా నాయక్, వీర స్వామి, అజ్మత్, కవిత, జ్యోతి, గౌస్, హరి ప్రసాద్ పాల్గొన్నారు.